క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

దక్కిలి: మండలంలోని వెలికల్లు సచివాలయ పరిధిలో సోమవారం మధ్యాహ్నం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కార్యాలయ వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ కార్యక్రమానికి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి హాజరవుతారని తెలిపాయి.

బంగారుపేటలో..

వెంకటగిరిరూరల్: మున్సిపాలిటీలోని బంగారుపేట సచివాలయం పరిధిలో సోమవారం ఉదయం 6.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నేదురుమల్లి కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమానికి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నాయి. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి.

కండలేరులో 12.185 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 12.185 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 845 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 10, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 10, లోలెవల్ స్లూయిస్‌కు 30 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

స్పోర్ట్స్ అకాడమీకి గూడూరు విద్యార్థి


సుశాంత్

గూడూరురూరల్: పట్టణానికి చెందిన సుశాంత్ పరుగు పందెం, కరాటేలో గోల్డ్ మెడల్ సాధించడంతో కడపలోని వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమీకి ఎంపికైనట్లు డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బీ సురేంద్ర తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల క్రితం డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ స్థాపించి, ఇప్పటి వరకు 200 మంది నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల విద్యను అందించామన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా చదివిన విద్యార్థులు అన్ని రంగాల్లో మంచి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. జీవీఎస్ స్కూల్‌లో ఫౌండేషన్ సాయంతో ఐదో తరగతి చదువుతున్న సుశాంత్ వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కోట: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత గృహ సారథులపై ఉందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఆదివారం కోటలోని తన నివాసంలో గృహసారథులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మమ్మ పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు బంగారు గొలుసు బహూకరణ


ఆలయ ఈఓ నవీన్‌కుమార్‌కు బంగారు గొలుసు అందజేస్తున్న దాత

చిల్లకూరు: మండలంలోని తూర్పుకనుపూరులో ఉన్న ముత్యాలమ్మకు దాతలు ఆదివారం బంగారుగొలుసు బహూకరించారు. నెల్లూరుకు చెందిన డీ శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలసి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఈఓ నవీన్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖరరెడ్డి, సాయికృష్ణారెడ్డికి రూ.70 వేల విలువ చేసే 11.40 మిల్లీగ్రాముల బంగారు గొలుసు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివకుమార్‌స్వామి, కోఆప్షన్ సభ్యుడు రమణయ్య పాల్గొన్నారు.

సంపాదనలో కొంత సేవలకు వినియోగించాలి

గూడూరురూరల్ : ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగించాలని గూడూరుకు చెందిన ప్రముఖ వైద్యుడు సి.జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గూడూరులోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు ప్రతి ఒక్కరూ సహాయం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆర్థిక స్తోమత లేని వారిని గుర్తించి, వారి విద్యకు సహాయపడాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, మధుసూదన్‌రెడ్డి, సిద్ధారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రజేంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, దశరథరామిరెడ్డి, ఇంద్రసేనమ్మ, వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేద్దాం


మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం(వెంకటగిరి): వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అందరం కలిసి సైనికుల్లా పని చేద్దామని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. వెంకటగిరిలోని ఎస్‌జీఆర్ భవనంలో రాపూరు, కలువాయి మండలాల వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నేదురుమల్లి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో వైఎస్సార్ సీపీకి ప్రజల్లో తిరుగులేని అభిమానం, నమ్మకం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు వైఎస్సార్ సీపీకే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీకి నమ్మక ద్రోహం చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యేని సస్పెండ్ చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఒక అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. పార్టీలో ఉంటూ ప్రతిపక్ష పార్టీ నాయకులకు వత్తాసు పలికిన ఆనంకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ప్రజా సంక్షేమమే ఊపిరిగా పాలన కొనసాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అవినీతి అక్రమాల్లో కూరుకుపోయిన టీడీపీపై ప్రజలకు ఏ మాత్రం సానుభూతి లేదన్నారు. తిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయఢంకా మోగిస్తారన్నారు. అత్యధిక మెజార్టీతో వెంకటగిరి నియోజకవర్గం గెలుపును సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ ప్రసన్న, జెడ్పీటీసీ సభ్యుడు బీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీలు ఆర్ లక్ష్మీదేవి, ప్రసన్న, వైఎస్సార్ సీపీ నేతలు పీ మధుసూదన్‌రెడ్డి, బీ పట్టాభిరామిరెడ్డి, పీ దయాకర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, పెంచలనసరసారెడ్డి, ఎం.వెంకటకృష్ణారెడ్డి, చెంచురామిరెడ్డి, వెంకటరమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సీ భాస్కర్‌రెడ్డి, పీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతే లక్ష్యం


మాట్లాడుతూ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ: మత్స్యకారుల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. తడ మండలంలోని మత్స్యకారులతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తడకండ్రిగలోని ఓ ప్రైవేటు హోటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే జీవన భృతిని రూ.4 వేల నుంచి రూ.10 వేలకు పెంచారని చెప్పారు. మత్స్యకారుల ప్రమాద బీమాని రూ.10 లక్షలకు, డీజిల్ సబ్సిడీని రూ.6 నుంచి రూ.9కి పెంచారన్నారు. మత్స్యకార భరోసా కింద 1,537 మందికి రూ.7.65 కోట్లు ఇచ్చారని చెప్పారు. ఆప్కాబ్ చైర్మన్ అనిల్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం పులికాట్ సరస్సు ముఖద్వారాల పూడికతీతకు రూ.112 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ జయలక్ష్మి, నేతలు కే ఆర్ముగం, మణి, చిన్నప్పన్, ఆళయ్య, వరప్రసాద్, ఏలయ్య, దేశింగ్, గుణ, వినోద్, రాజేంద్ర, శివకుమార్, ఫిషరీష్ డీడీ శ్రీనివాసనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పవిత్రోత్సవాలకు కోన ముస్తాబు

- అంకురార్పణ రేపు
- 29న పూర్ణాహుతితో ముగింపు


పవిత్రోత్సవాలకు సిద్ధం చేస్తున్న హోమ గుండాలు

రాపూరు: పెనుశిల లక్ష్మీనరసింహస్వామివారి పవిత్రోత్సవాలకు పెంచలకోన క్షేత్రం ముస్తాబవుతోంది. మంగళవారం నుంచి ఆలయంలో స్వామివారి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవారి అలంకార మండపంలో హోమాల నిర్వహణకు హోమగుండాలు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు మాట్లాడుతూ స్వామివారి దేవస్థానంలో నిత్యం జరిగే సేవల్లో తెలిసో తెలియక జరిగిన సకల దోషాల ప్రాయశ్చిత్తం కోసం పవిత్రోత్సవాలను నిర్వహిస్తారని తెలిపారు. 26వ తేదీ సాయంత్రం వేదస్వస్తి, విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మత్స్యంగ్రణం, అంకుర్పాణ, శ్రీవారికి స్నపన తిరుమంజనం, పవిత్రాల ప్రతిష్ట, ఆదివాస హోమం, ఆదివాస పవిత్ర సమర్పణ జరుగుతుందన్నారు. 27వ తేదీ సోమకుంభారాధన, అగ్నిప్రతిష్ట, పవిత్రాల సమర్పణ, ప్రాకారోత్సవం నిర్వహిస్తామన్నారు. 28వ తేదీ చదుస్థానార్చన, వేద, దివ్య పారాయణం, హోమం, 29వ తేదీ శేషవాహన సేవ, చతుస్థానార్చన, శాంతి హోమం, మహాకుంభప్రోక్షణ, పూర్ణాహుతి జరుగుతాయని చెప్పారు.

ఘనంగా గణపతి హోమం


హోమంలో పాల్గొన్న భక్తులు

గూడూరురూరల్: పట్టణంలోని ఇందిరానగర్ మోదువనంలో ఉన్న వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఆదివారం గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బీ రవికుమార్, ప్రీతిరెడ్డి దంపతులు సౌజన్యంతో గణపతి హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలోవె వైఎస్సార్ సీపీ నేతలు ఎం విజయకుమార్‌రెడ్డి, ఎం రాధాకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే తూర్పువీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు శరణ్య


శరణ్య

ఓజిలి: విజయవాడ నిడమనూరులోని మురళి రిసార్ట్ సోమవారం జరగనున్న రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాల విద్యార్థిని కొండూరు శరణ్య ఎంపికైనట్లు హెచ్‌ఎం వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. ఈ నెల 22వ తేదీన ఎస్వీయూ క్యాంపస్‌లో చిరుధాన్యాల ఆవశ్యకతపై జరిగిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌లో శరణ్య జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. దీంతో ఆమెను రాష్ట్రస్థాయి సెమినార్ పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక కావడానికి కృషి చేసిన సైన్స్ ఉపాధ్యాయుడు సురేంద్రరెడ్డిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు


బజారువీధిలో కాలువ శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

వెంకటగిరి రూరల్: పోలేరమ్మ జాతర సందర్భంగా పట్టణంలోని పలు ప్రధాన మార్గాల్లో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేస్తున్నారు. రెండు రోజులుగా జాతర నిర్వహించే ప్రధాన ప్రాంతాలైన కుమ్మరివీధి, జీనుగుల వారి వీధి, మల్లమ్మగుడివీధి, బజారు వీధి తదితర ప్రాంతాల్లో సుమారు 50 మంది పారిశుద్ధ్య కార్మికులకు డ్రైనేజీలు శుభ్రం చేస్తున్నారు. వ్యర్థాలను తొలగిస్తున్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన


ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చిన రోగులు

దక్కిలి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చాగణం లలితమ్మ, భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర అరవింద్ నేత్రాలయ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసి 45 మందికి ఉచితంగా మందులు, 50 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. అలాగే 57 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేసి, తిరుపతికి తరలించారు. ట్రస్టు ఎండీ చాగణం గౌరీ శంకర్, సీఈఓ సీతారామ్‌నాయుడు మాట్లాడుతూ ఆపరేషన్లకు ఎంపికైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ఏఓ కృష్ణా గల్లా పాల్గొన్నారు.

నిరుపయోగంగా పాఠశాల భవనాలు


వేలికాడులో నిరుపయోగంగా మారిన పాఠశాల భవనం

దొరవారిసత్రం: మండలంలో విద్యార్థులు లేక మూతపడిన పలు పాఠశాల భవనాలు నిరుపయోగంగా మారాయి. పడమటికండ్రిగ, వేలికాడు, ఆనేగొట్టం, చవటకండ్రిగ, కలగుంట తదితర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను గత ప్రభుత్వంలో విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉందన్న కారణంతో మూసివేశారు. దీంతో కొన్నేళ్లుగా పాఠశాల భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఇవి మందు బాబులు, అకతాయిల అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయని గ్రామస్తులు వాపోతున్నారు.

ఆర్థిక సంఘం నిధి.. అభివృద్ధి సవారీ


కోటపోలూరులో నిర్మించిన సీసీ రోడ్డు

సూళ్లూరుపేట రూరల్: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పల్లెలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. సూళ్లూరుపేట మండలంలోని పలు గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం, మండల సాధారణ నిధులతో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా సీసీ రోడ్లు, పొలాలకి వెళ్లే మట్టి రోడ్లు, తాగునీటి పథకాలు, రక్షణ గోడలు తదితర పనులు జరుగుతున్నాయి. మండలంలోని ఆబాక గ్రామంలో 15 ఆర్థిక సంఘం నిధులతో పలు రోడ్లు వేశారు. అలాగే ఎస్వీ కండ్రిగలో రూ. 4 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించారు. మన్నేముత్తేరి పంచాయతీ చిన్న ఉల్పాపడవ గ్రామానికి రూ.2.25 లక్షలతో తాగునీటికి పైప్‌లైన్ వేశారు. సాధారణ నిధులతో పంట పొలాలకు వెళ్లేందుకు ఇలుపూరులో రూ. 4 లక్షలతో రోడ్లు నిర్మించారు. మన్నేముత్తేరి పంచాయతీ ఉల్పాపడవ గ్రామంలో పొలాలకు రూ. 5.9 లక్షలతో రోడ్లు వేశారు. కడపత్ర పంచాయతీ పేర్నాడు ఎస్సీ కాలనీలో రూ.6 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించారు. కోటపోలూరు పంచాయతీలో ఐదు చోట్ల రూ. 8 లక్షలతో సీసీ రోడ్లు పనులు చేశారు. మన్నేముత్తేరి పంచాయతీ బోడివాని దిబ్బ గ్రామంలో పొలాలకు రూ. 5.8 లక్షలతో రక్షణ గోడ నిర్మించారు. కొరిడి గ్రామంలో రూ.5 లక్షలతో పంచాయతీ భవనం నిర్మించారు.

జిల్లాస్థాయి పోటీలకు నిడిగల్లు చిన్నారులు


జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఎంఈఓ ప్రదీప్, పీఈటీ మణెమ్మ

దక్కిలి(బాలాయపల్లి): బాలాయపల్లె మండలంలోని నిడిగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల పీఈటీ మణెమ్మ ఆదివారం తెలిపారు. వెంకటగిరిలో జరిగిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, అండర్-17 బాల బాలికల పోటీల్లో 12 మంది విజేతగా నిలిచి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. వీరిలో అండర్-14 విభాగంలో ఎం శిరీష (షాట్‌పుట్, త్రోబాల్), వెన్నెల (షాట్‌పుట్), ప్రేమ్‌కుమార్ (తోబాల్, బాల్‌బ్యాడ్మింటన్), హరీష్ (త్రోబాల్, షటిల్), ఎస్‌డీ మునాఫ్, బి ప్రేమ్, కె హరీష్, జి సుశాంత్, జి మహేష్‌లు (బాల్‌బ్యాడ్మింటన్), టి ఈశ్వర్ (కబడ్డీ) ఎంపికయ్యారు.

అండర్-17 విభాగంలో మంజూషా (జావిలిన్ త్రో), హరిణి (డిస్కత్రో), మనోజ్ కార్తీక్ (కబడ్డీ), చైతన్య (డిస్కత్రో), ఈశ్వర్ (బాల్‌బ్యాడ్మింటన్)కు ఎంపికైనట్లు తెలిపారు. వీరిని ఎంఈఓ-2 బీరం ప్రదీప్‌కుమార్, ఆ పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం


నూతన కార్యవర్గ సభ్యులను సత్కరిస్తున్న నేతలు

నాయుడుపేటటౌన్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తాస్తున్నామని ఆర్యవైశ్యం సంఘ గౌరవాధ్యక్షుడు పీ జయరాజ గోపాల్ అన్నారు. పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం వేడుకగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా టీ సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా ఎస్ చంద్రశేఖర్, కోశాధికారిగా ఎం మల్లికార్జునరావు, కార్యవర్గ సభ్యులుగా జీ కిషోర్‌కుమార్, కే సురేంద్ర, డీ చెంచు నిరంజన్, వై శ్రీనివాసులు, మరో తొమ్మిది మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రూరల్ జిల్లా అధ్యక్షుడు కే సుబ్రమణి, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు కే వెంకటేశ్వర్లు, వై లక్ష్మీనారాయణ, జీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవ నిర్వాహకులకు సన్మానం


వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహకులను సన్మానిస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

వెంకటగిరిరూరల్: పట్టణంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు విశ్వహిందూ పరిషత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. పట్టణంలోని వెలమపాళెంలో ఉన్న శ్రీలక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో చవిత ఉత్సవ నిర్వాహకులకు ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ, విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు నర్రా రవి, కార్యదర్శి మల్లికార్జున్, వివేకానంద సేవా సమితి సభ్యులు వడ్లమూడి భాస్కర్, దుప్పటి నాగమోహన్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు రమణ హనుమంతు, రాజేష్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష రోగులకు రక్ష


గూడూరు రూరల్: రామలింగాపురంలో రక్త నమూనాలను సేకరిస్తున్న హెల్త్ సూపర్‌వైజర్


సైదాపురం: బీపీ పరీక్షిస్తున్న ఏఎన్ఎం


వంజివాకలో ఇంటింటి సర్వేలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న వైద్య సిబ్బంది

గూడూరురూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రోగులకు రక్షణగా నిలుస్తుందని, ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైద్యసేవలు అందించేలా చర్యలు చేపడుతున్నామని ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని రామలింగాపురం, నెర్నూరు, తిప్పవరప్పాడు గ్రామాల్లో సూపర్‌వైజర్ మస్తానయ్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, తదితరులు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సర్వేని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి, వ్యాధిగ్రస్తులను గుర్తించి యాప్‌లో నమోదు చేస్తున్నారన్నారు. వీరి ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్సలు అందజేస్తామని చెప్పారు.

ఇంటింటా సర్వే..

సైదాపురం: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్యసిబ్బంది ఆదివారం మండలంలోని గంగదేవిపల్లె, చాగణం, రామసాగరం, చీకవోలు గ్రామాల్లో వలంటీర్‌తో సర్వే చేశారు. వైద్యులు డాక్టర్ జనార్దన్, డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఇంటింటిని సందర్శించి, రోగులను గుర్తించి యాప్‌లో నమోదు చేస్తున్నామన్నారు.

ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు

కోట: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని చిట్టేడు పీహెచ్‌సీ వైద్యాధికారి నాగరాజు తెలిపారు. ఆదివారం మండలంలోని వంజివాకలో జరుగుతున్న ఇంటింటి సర్వేని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఏఎన్ఎంలు, సీహెచ్‌ఓలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన వారికి ఏడు రకాల ఆరోగ్య పరీక్షలు చేసి, ఆ ఫలితాలను జేఏఎస్ యాప్‌లో నమోదు చేస్తున్నారన్నారు. ఆరోగ్య సేవలు అవసరమైన వారిని గుర్తించి టోకెన్‌లు అందజేస్తారన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి నిర్వహించే వైద్యశిబిరాలకు వారిని తరలించి చికిత్సలు చేసి, మందులు ఉచితంగా అందజేస్తామన్నారు.

30 నుంచి ఆరోగ్య సురక్ష

రాపూరు: మండలంలో 30వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. మండలంలో 30వ తేదీ గోనుపల్లె, అక్టోబర్ 3, 4 తేదీల్లో రాపూరు, 5వ తేదీ పంగిలి, 6న గుండవోలు, 7న ఆకలివలస, 9న పెనుబర్తి, 10న శానాయిపాళెం, 11న తెగచర్ల, 12న సిద్ధవరం, 13న జోరేపల్లె, 16వ తేదీ రాపూరు సచివాలయం, 25న సంక్రాంతిపల్లె, 26న నెల్లేపల్లె, 27న గిలకపాడు, 28న బోజ్జనపల్లె, 30న కంబాలపల్లె గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు.